ప్రజాశక్తి

బుధవారం 20 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కృష్ణా తీరానికి ముంపు-ముప్పు

- భారీగా పెరిగిన వరద ప్రవాహం
- ప్రకాశం బ్యారేజికి 4.92 లక్షల క్యూసెక్కుల రాక
- పులిచింతల నుంచి 4.13 లక్షల క్యూసెక్కుల విడుదల
- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా నదీ తీర ప్రాంతంలోని మండలాల్లో ముంపు సమస్య పెరిగింది. ఎగువ నుంచి వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో ప్రకాశం బ్యారేజి ఎగువ, దిగువ ప్రాంతాల్లో ముంపు సమస్య ఏర్పడింది. తాజా సమాచారం ప్రకారం మంగళవారం రాత్రి 10.30 గంటలకు అందిన సమాచారం ప్రకారం ప్రకాశం బ్యారేజికి 4.92 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు.బుధవారం ఉదయానికి ప్రకాశం బ్యారేజికి 6 లక్షల

సురక్షిత ప్రాంతాలకు తరలుతున్న తుళ్లూరు మండలం రాయపూడి లంకవాసుల

క్యూసెక్కుల వరద నీరు రావచ్చుని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ముంపు సమస్య మరింత

2లో

బిక్కుబిక్కుమంటూ సురక్షిత ప్రాంతాలకు లంకల వాసులు

ప్రజాశక్తి - తుళ్లూరు

కృష్ణానదికి వరద హెచ్చరికల నేపథ్యంలో లంక గ్రామాలు బిక్కుబిక్కుమంటున్నాయి. మంగళవారం రాత్రికి కృష్ణానదికి 5 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుందన్న ప్రచారంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వరద ప్రమాదం దష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుళ్లూరు తహశీల్దార్ హరిబాబు, సిఐ శ్రీనివాసరావు రాయపూడి లంకకు వెళ్లి రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రాయపూడి లంకలో సుమారు 140 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించడంతో పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలివెళుతున్నారు. ఉద్ధండరాయునిపాలెం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం లంకల్లో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

పడవల్లో సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్న లంక వాసులు

పి4తో పేదరిక నిర్మూలన

- సాధ్యం చేసి చూపిస్తామన్న సిఎం చంద్రబాబు
- బంగారు కుటుంబాలు, మార్గదర్శకులతో భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పి-4తో పేదరిక నిర్మూలన సాధ్యమని తాను బలంగా నమ్ముతున్నానని, అమలు చేసి చూపిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి బంగారు కుటుంబాలు (పేదలు) రేపటి మార్గదర్శకులుగా మారతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పి4 అమలుపై మంగళగిరిలో మంగళవారం జరిగిన సదస్సులో బంగారు కుటుంబ సభ్యులు, మార్గదర్శకులతో సిఎం ముఖాముఖిగా మాట్లాడారు. నేనూ మార్గదర్శినే... కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేకుండా.. స్వచ్ఛందంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నామని వివరించారు. పి-4 అమలుపై ఇకపై ప్రతిరోజూ

బంగారు కుటుంబాలు, మార్గదర్శకులతో సిఎం చంద్రబాబు

2లో

నిండుకుండలా జలాశయాలు.. నిండుకున్న తాగునీరు

- గుంటూరులో మూడ్రోజులుగా సరఫరాలో అంతరాయం
- అప్రకటిత నిలిపివేతతో ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి-గుంటూరు

భారీ వర్షాలు, వరదనీటితో సాగర్ జలాశయాలల్లో నిండుగా నీరు ఉన్నా, కృష్ణా నదికి 30 కిలోమీటర్ల దూరంలోని గుంటూరు నగరంలో మాత్రం తాగునీటి సమస్య వెంటాడుతోంది. సరఫరాలో అప్రకటిత అంతరాయంతో నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు వరదనీరు కలవటంతో రంగు మారిన నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని వాడుతున్న వారికి దురదలు వస్తున్నాయి. దీనిపై ఫిర్యాదులు చేసినా మార్పు లేదు.

గుంటూరు నగరంలో మూడ్రోజులుగా తాగునీటి కొరత ఏర్పడింది. ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వివిధ రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండి. వీటికి లాడ్జి సెంటర్ సెంటర్ వద్ద ఉన్న హై లెవల్ రిజర్వాయర్ (హెచ్ఎల్ఆర్) ద్వారా తాగునీరు సరఫరా అవుతుంది. సరఫరాలో అంతరాయం వల్ల బృందావన్‌గార్డెన్స్, రాజేంద్రనగర్, భాగ్యనగర్, స్తంభాలగరువు, తుఫాన్ నగర్, మారుతీనగర్, స్వర్ణభారతి నగర్, స్వర్ణాంధ్ర నగర్, సుందరయ్య నగర్, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో

జర్నలిస్టు కాలనీలో రంగుమారిన నీరు

2లో

నిండుకున్న తాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

నీటి సరఫరా పూర్తి స్థాయిలో జరగట్లేదు. శివారు ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఆదివారం నుండి సరఫరా ఆగిపోయింది. కొన్ని ప్రాంతాలకు రెండ్రోజుల నుండి రావట్లేదు. హెచ్‌ఎల్‌ఆర్ ద్వారా నగరంలోని దాదాపు సగం జనాభాకు నీటి సరపఫరా అవుతోంది. ఉప్పునీటి మోటార్లు ఉన్న వారికి పెద్దగా ప్రభావం ఉండట్లేదు. కానీ పూర్తిగా మున్సిపల్ నీటిపైనే ఆధారపడిన వారు ప్రత్యామ్నాయ మార్గం లేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్లాంట్ల వద్ద నీరు కొనుక్కొని వాడుకుంటున్నారు. బొట్టు బొట్టు లెక్కబెట్టుకొని వాడుకుంటున్నారు.వాటితో కనీస అవసరాలు కూడా తీరట్లేదు.

వరదల నేపథ్యంలో ఉండవల్లి వద్ద కృష్ణా నది నుండి గుంటూరుకు నీటిని పంపింగ్ కోసం ఉపయోగించే మోటార్లు దెబ్బతిన్నట్లు సమాచారం. అక్కడ ఐదు మోటార్లకుగాను రెండు మోటార్లే పనిచేస్తున్నాయని తెలిసింది. దీంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అక్కడక్కడా అరకొరా సరఫరా చేస్తున్నా అది మెయిన్ పైప్‌లైన్‌కు దగ్గరగా ఉన్న ఇళ్లకు మాత్రమే నీరు సరఫరా అవుతోంది. ఇదిలా ఉంటే సరఫరా నిలిచినా జిఎంసి అధికారులు ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. రిజర్వాయర్ల వద్దకు వెళ్లి అడిగిన వారికి విడుదల చేశామని చెబుతున్నారు. కానీ నీరు మాత్రం రావట్లేదు. దీంతో ప్రజలు అర్ధగంటకోసారి మోటార్లు వేసి నీటి కోసం ఎదురు చూస్తున్నారు. దీనిపై సంబంధిత జిఎంసి అధికారులను వివరణ అడిగే ప్రయత్నం చేసినా అందుబాటులోకి రాలేదు.

రంగు మారిన నీరు

కృష్ణా నదికి వరద నీరు వస్తున్న నేపథ్యంలో రంగు మారిన నీరు సరఫరా అవుతుంది. నగరం మొత్తం స్వచ్ఛత లేని ఎర్రటి నీరు సరఫరా అవుతోంది. ఫిల్టరేషన్ చేస్తున్నారా..? అదే నీటిని సరఫరా చేస్తున్నారో ప్రజలకు అర్థం కావట్లేదు. ఫిల్డర్ చేస్తే రంగునీరు ఎందుకు వస్తుందని ప్రశిస్తున్నారు. దీంతో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని నగర కమిషనర్ సూచించారు. ఇప్పటికైనా నీటిని పూర్తిగా ఫిల్డర్ చేసి స్వచ్ఛమైన నీటిని ఇవ్వాలని కోరుతున్నారు.

25న కలెక్టరేట్ వద్ద రజకుల ధర్నా

ప్రజాశక్తి - తెనాలి : కూటమి ప్రభుత్వం ఎన్నికలలో రజక వృత్తిదారుల సంక్షేమ చట్టం అమలుకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఈనెల 25న గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను చేపట్టనున్నట్లు రజక వత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వర్లు తెలిపారు. ధర్నా కరపత్రాలను పట్టణంలో వృత్తిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, రజకుల సంక్షేమానికి ఆదరణ పథకం ద్వారా అవసరమైన సాంకే తిక వృత్తి పరికరాలు అందించాలని, 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు సామాజిక భద్రత పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అపార్టుమెంట్లలో పనిచేసే వాచ్‌మెన్లపై దాడులు అరికట్టాలన్నారు. సంఘం పట్టణ అధ్యక్షులు సిహెచ్ బుచ్చిబాబు, ఎన్ వెంక టేశ్వరరావు, ఎన్ శ్రీనివాసరావు, ఎం.నాగమల్లేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్థలం వివాదంంలో ఘర్షణ

ప్రజాశక్తి–ఈపూరు : మండలంలోని నల్లగొండ తండాలో ఇంటి స్థలం విషయంలో ఇరు వర్గాలు రాళ్లురువ్వుకొని, కర్రలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దాడిలో భూక్య ధనాకు నాయక్, భూక్య లక్ష్మనాయక్, భూక్య హరిబాబు నాయక్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులు ఈపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట వెళ్లినట్లు బంధువులు తెలిపారు.

వీరభద్ర స్వామి పల్లెర జాతర

ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పోలీసు కార్యాలయంలో నెలకొన్ని వీరభద్ర స్వామి వారి 24వ పల్లెర జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్, జిల్లా అదనపు ఎస్పీ హనుమంతు ఆధ్వర్యంలో డిఎస్‌పి ఏడుకొండల రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. శాస్త్రోకంగా పూజలు నిర్వహించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ఇతర భక్తులు పాల్గొని, స్వామివారి ఆశీస్సుకు పొంది, అన్న ప్రసాదాలను స్వీకరించినారు.

ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి ఉధృతి

కృష్ణా తీరానికి ముంపు-ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

పెరగనుంది. పులిచింతల నుంచి 4.13 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల నేపథ్యంలో పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి గుంటూరు జిల్లా కొల్లిపర వరకు ముంపు సమస్య పొంచి ఉంది. ఇప్పటికే గత 10 రోజుల కాలంలో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల పొలాల్లో నీరు బయటకు పోవడం లేదు. కాల్వల్లో నీరు పూర్తిగా ఉంది. దీంతో నీరు బయటకు పోకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తాజాగా వస్తున్న వరద ప్రవాహం మరింత ఇబ్బందిపెడుతోంది.

ఇటీవల సాగు చేసిన పైర్లు నీట మునిగి ఉన్నాయి. నదీ పరివాహక మండలాలు దాచేపల్లి, మాచవరం, అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు, అమరావతి, తుళ్లూరు, తాడేపల్లి, తెనాలి, కొల్లిపర మండలాల్లో వివిధ రకాల పంటలకు సంబంధించిన పైర్లకు ముంపు సమస్య మరింత పెరగనుంది. ఈ మండలాలోని పరివాహక గ్రామాల్లో సాగు చేసిన వరి, పత్తి, మిర్చి, పసుపు, కంద, కూరగాయాల తోటలు నీటిలో తేలియాడుతున్నాయి. దీంతో ఎక్కువ రోజులు నీటిలో ఉంటే పైర్లు నిలదొక్కుకోవడం కష్టమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే డెల్టా పరిధిలోని పలు గ్రామాల్లో వెదపద్ధతిలో సాగు చేసిన వరికి సంబంధించి 70 వేల ఎకరాల్లో పైర్లు నీట మునిగి ఎందుకు పనికిరాకకుండా పోయాయి. దీంతో వారు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితులు వరద ప్రవాహం కొనసాగడం, వర్షాలు కూడా తోడవ్వడం వల్ల మరో సారి వెదపద్ధతిలో సాగుకు అవకాశం లేదంటున్నారు. అయితే నాట్లు వేయాలన్నా సమయం లేదని, అంతేగాక నారుమళ్లు కూడా అందుబాటులో లేవని తాడేపల్లి, మంగళగిరి, తెనాలి, కొల్లిపర, చేబ్రోలు, పొన్నూరు ప్రాంత రైతులు చెబుతున్నారు. మొత్తంగా జూన్‌లో అనావృష్టి, జులై ఆగస్టులో అతివృష్టి పరిస్థితులు రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. పైర్లు ప్రాథమిక దశలోనే దెబ్బతినడం వల్ల పెట్టుబడి నష్టం తీవ్రంగా ఉంది. బంగాళాఖాతంలో వాయుగుండం తీరం దాటిని తరువాత గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి.

రైలు బ్రిడ్జి ఎత్తుకు సమీపానికి నీరు

ప్రకాశం బ్యారేజీ వద్ద ఉధృతంగా ప్రవాహం

ప్రజాశక్తి- తాడేపల్లి



ప్రకాశం బ్యారేజీ వద్ద మంగళవారం ఉదయం నుండి గంట గంటకు వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువ నుండి బ్యారేజీ వద్దకు 4 లక్షల 81 వేల 194 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా 4 లక్షల 85 వేల 539 క్యూసెక్కులను దిగువకు సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండగా రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. సీతానగరం పుష్కర గట్ల వద్ద పర్యాటకులు వెళ్లకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. రైలు బ్రిడ్జి వంతెనను తాకేంత స్థాక్తిఇలో నీరు పోటెత్తుతోంది. 13.5 అడుగుల వద్ద బ్యారేజీ నీటి మట్టముంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు కోరారు.

పి4తో పేదరిక నిర్మూలన

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణ ఉంటుందని, మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుందని తెలిపారు. విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చారు.

పి4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం వీరపనేని గూడెంకు చెందిన పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తాను ఇంటర్ చదివానని, తనకు చిన్న వయస్సులో వివాహమైందని, కొద్ది నెలలకే భర్త మరణించాడని, చివరికి తన నెలల కుమారునితో తల్లి వద్దకు చేరానని అన్నారు. పి-4లో తనను ఎంపిక చేసిన తరువాత హెచ్‌సిఎల్ కంపెనీ వారు కంప్యూటర్ శిక్షణ ఇచ్చి రూ.15 వేలు వేతనం ఇస్తున్నారని తెలిపారు. తాను నిలదొక్కుకొని తన కుమారుణ్ణి చదివించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. కొండపల్లికి చెందిన మరో మహిళ కుటుంబాన్ని కొండపల్లి జ్యూయలరీ అసోసియేషన్ ప్రతినిధి మేడసాని కిషోర్ ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఆయన్ను సిఎం అభినందించారు. కృష్ణాజిల్లాకు చెందిన మరో ముగ్గురు కత్తి జ్ఞానమ్మ, పగడాల సుమ, రిజ్వానాలను మార్గదర్శకులు కె.రమణయ్య, సిహెచ్ హరీష్‌కుమార్ దంపతులు ఆదుకునేందుకు ముందు వచ్చారు. వీరందరిని సిఎం సన్మానించారు. మెఘా ఇంజినీరింగ్ తరుపున సంస్థ ప్రతినిధి పి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో వెయ్యి కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. నూజివీడు సీడ్స్ ప్రతినిధి ఆషా ప్రియ ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లో 120 కుటుంబాలను దత్తత తీసుకుని వారికి మండవ ఫౌండేషన్ నుంచి వెటర్నీరీ, ఎగ్రికల్చర్, మెడిసిన్ రంగాల్లో చేయూత నిస్తున్నట్టు తెలిపారు. తాను 2017లో ఓవర్సీస్ విద్య పథకం ద్వారా 10 లక్షలతో ఉన్నత చదువులు చదివానని ఇప్పుడు పలువురు పేదలను ఆదుకునేంత అవకాశం వచ్చిందని కృష్ణా జిల్లాకు చెందిన సాత్విక్ మురారీ తెలిపారు. తాను సొంతంగా కంప్యూటర్‌సంస్థ ఏర్పాటు చేసి పేదలను ఆదుకుంటానని చెప్పారు. వాసవ్య మహిళా మండలి నుంచి డాక్టర్ కీర్తి మాట్లాడుతూ మహిళా స్వావలంభనకు తమ సంస్థ 300 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

పి4 కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన బంగారు కుటుంబాల సభ్యులు, చేయుత అందించిన మార్గదర్శులతో సిఎం మాట్లాడి వారు ఆర్థికంగా ఎదుగుతున్న విధానం గురించి తెలుసుకున్నారు. కుప్పం నియోజకవర్గంకు సంబంధించి 250 బంగారు కుటుంబాలను చంద్రబాబు మార్గదర్శిగా ఉంటూ వేదికపై ఏర్పాటు చేసిన అడాప్షన్ ట్రీ వద్ద వారిని దత్తత తీసుకున్నారు. స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించటానికి అట్టడుగున ఉన్న కుటుంబాలకు, ఉన్నత స్థాయిలో ఉన్న వారు దత్తత తీసుకొని అవసరమైన సహకారం అందించటమే ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజలు భాగస్వామ్యం పి4 కార్యక్రమమని అన్నారు. అవగాహన లేక పి4 కార్యక్రమాన్ని అవహేళన చేసిన వారి చరిత్రహీనులు అవుతారని, సమర్ధించిన వారు చరిత్రను సృష్టిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, ఏపీ ఎన్‌ఆర్టీ ఆధ్యక్షులు వి.రవి, 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, మహహ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజ పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై హత్యాయత్నం కేసు కొట్టివేత

ప్రజాశక్తి–గుంటూరు లీగల్

న్యాయవాదులతో టిడిపి నాయకులు

గుంటూరు కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా 2021 మార్చి 10న జరిగిన ఘర్షణలకు సంబంధించి టిడిపి నాయకులపై నమోదు అయిన హత్యాయత్నం కేసును కొట్టి వేస్తూ ప్రిన్సిపల్ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదినీ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం స్థానిక కెఎల్‌పి పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ జరిగింది. టిడిపి వారు తమపై దాడి చేశారని వైసిపి వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారించిన జడ్జి ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోవడంతో టిడిపి నాయకులు వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, శాఖమూరి వంశీకృష్ణ, లంక ఉదయకుమార్‌తో సహా 23 మంది టిడిపి నాయకులపై కేసు కొట్టివేశారు. నిందితుల తరుపున న్యాయవాదులు కట్టా కాళిదాస్, శ్రీరాం రాజీవ్ ఆనంద్ వాదించారు.

క్వారీ ఆలయ కమిటీ చైర్మన్‌గా అనంతలక్ష్మి నారాయణ

ప్రజాశక్తి - చేబ్రోలు

వడ్లమూడిలోని శ్రీ బాల కోటేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా అనంత లక్ష్మినారాయణ, ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా పాలపర్తి శివపార్వతి, పేరం సుబ్బారావు, మోపర్తి అనిత, కొచర్ల వెంకట్రావు, ముసలా నాంచారమ్మ, నారిశెట్టి శ్రీరామచంద్రమూర్తి, పల్లా ఆదిలక్ష్మి, వడ్లమూడి మారుతి ప్రసాద్, ఎక్స్ అఫిషియో సభ్యులుగా గూడూరు సాంబశివరావు బాధ్యతలను స్వీకరించారు. వీరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అనంత లక్ష్మినారాయణ చెప్పారు. ప్రమాణ సీకారోత్సవంలో టిడిపి మండల అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరంకీ రంగారావు, ఆలయ ఈవో నరసింహారావు వెలగా పవన్, ఎంపీటీసి సురగాని గోవిందు పాల్గొనినారు.

సైనిక్ సంక్షేమ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి–గుంటూరు లీగల్

ప్రారంభిస్తున్న జియావుద్దీన్

జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జియావుద్దీన్ మాట్లాడుతూ సైనిక్ సంక్షేమ కార్యాలయంలోని వారికి, మాజీ సైనిక ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి న్యాయసహాయం కావాలన్నా, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించాలన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌కు ప్యానల్ అడ్వకేట్‌గా పి.రాజేష్‌లింగం, పారా లీగల్ వాలంటీర్‌గా పి.శిరీషను నియమించారు. కార్యక్రమంలో సైనిక్ సంక్షేమ ఆఫీసర్ ఆర్.గుణశీల,, మాజీ సైనికోద్యోగులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ స్టాఫ్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి : సిఐ

ప్రజాశక్తి - మాచర్ల

వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే అపరాధ రుసుంతో పాటు కేసులు నమోదు చేస్తామని మాచర్ల సీఐ ప్రభాకర్ హెచ్చరించారు. పట్టణంలోని పలు కూడళ్లలో శుక్రవారం పట్టణ ఎస్ఐ వెంకట్రావుతో కలసి సిఐ ప్రభాకర్ వాహనాలను తనిఖీ చేశారు. బండి పత్రాలు, సీ బుక్, ఇన్స్యూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ మద్యం సేవిం చి వాహనాలు నడిపితే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణించినా, అతి వేగంతో వాహనాలు నడిపినా, మైనర్లు డ్రైవింగ్ చేసినా చర్యలు తప్పవన్నారు. తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వారిపై 10 కేసులు నమోదు చేసి రూ.8వేలు పెనాల్టీ విధినట్లు తెలిపారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఈ నెల 27న ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని విజయపురిసౌత్ ఎస్ఐ అశోక్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ, అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు, నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు.

చాకిరీ నుంచి విముక్తి కలిగించండి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ప్రాజెక్టు సిడిపిఓకు తాము చేస్తున్న చాకిరీ నుంచి విముక్తులను చేయాలని కోరుతూ మంగళగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పని చేస్తున్న అంగనవాడి హెల్పర్లు ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, గుంటూరు కలెక్టర్‌కు వినతి పత్రాలు పోస్టల్ ద్వారా పంపినట్లు తెలిపారు. మంగళగిరి ఐసిడిఎస్ కార్యాలయంలో స్వీపర్‌ను, వాచ్‌మెన్‌ను పెట్టుకోకుండా రోజు ఒక హెల్పంతో ఉదయం 9 నుంచిసాయంత్రం 6 గంటల వరకు చాకిరి చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. రోజు ఒక హెల్పర్‌తో సిడిపిఓ కార్యాలయం కాంపౌండ్ మొత్తం శుభ్రం చేయిస్తున్నారని ఆ కాంపౌండ్‌వాల్‌లో పాములు తిరుగుతున్నాయని, మరుగుదొడ్లు కడిగిస్తున్నారని తెలిపారు. కార్యాలయ ఆపరేటర్, సూపర్వైజర్లు 9 మందిలో 8 మంది, కార్యాలయంలో పనిచేసే మరో ఐదుగురు వారు తినే క్యారేజీ, టిఫిన్‌బాక్స్‌లు కడిగిస్తున్నారని పేర్కొన్నారు. ఐసిడిఎస్ కార్యాలయం మొత్తం శుభ్రం చేసి, 13 మందికి సేవ చేసి, మరుగుదొడ్లను కూడా కడిగిస్తున్నారని ఇలాంటి చాకిరి తాము చేయలేమని, విముక్తి కలిగించాలని విన్నవించారు.

ముంపునకు గురైన పొలాలు పరిశీలన

ప్రజాశక్తి - పెదకాకాని

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపు నకు గురైన పంట పొలాలను మంగళవారం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఆచార్య ఎన్జీ రంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయం డాక్టర్ పివి సత్యనారా యణ, వారి బృందం పెదకాకాని మండలంలోని వెంకట కృష్ణాపురం, గొల్లవారి పాలెం,నంబూరు సి బ్లాక్, ఉప్పలపాడులోని ముంపుకి గురైన వరి పొలాలను, పరిశీలించారు. సి-బ్లాక్‌లోని పొలం పూర్తిగా నీట మునిగిందనీ, నీరంతా పోయాక స్వల్పకాలిక రకాలైన వరిని నాటే పద్ధతిలో వేసుకోవాలని తెలిపారు. అది కుదరని పక్షంలో డిసెంబర్లో మినుము లేదా జొన్నకాని పెట్టుకోవా లని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మం డల వ్యవసాయాధికారి రమణకుమార్ మరియు శాస్త్రవేత్తలు డాక్టర్ మోహన్ రెడ్డి రామకష్ణ, డాక్టర్ కష్ణ నాయక్, డాక్టర్ పి.కిషోర్ వర్మ , డాక్టర్ ఎస్ ప్రతిమశ్రీ, డాక్టర్ రాజేష్ చౌదరి మరియు వెంకట కష్ణాపురం గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ళ వెంకటేశ్వ రరావు, గ్రామ రైతులు పాల్గొనున్నారు.

ఈ-క్రాప్ నమోదు చేయాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని విసదల, గుండ్లపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిని కె.లక్ష్మి మాట్లాడుతూ పంటను పంట నమోదు భరోసా కేంద్రాలలో చేయించుకోవాలి అని తెలిపారు. కౌలు రైతు గుర్తింపు కార్డులు తీసుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ డబ్బులు జమ కాని రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో మీ అర్జీలను ఈనెల 25 లోపు ఇవ్వాలి తెలిపారు. సాగు చేస్తున్న పంటలను ఈ క్రాస్ నమోదు చేసుకోవడం వల్ల వాతావరణ పరిస్థితులు ఇబ్బందులు ఎదురైనప్పుడు ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు.

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కొల్లిపర

కష్ణా నదికి భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ జి సిద్ధార్థ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు మంగళవారం కృష్ణ పరీవాహ ప్రాంతం, లంక గ్రామాలైన అన్నవరపు లంక పాత బొమ్మవానిపాలెం గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. కృష్ణా నది వరద గంటకు పెరుగుతున్నతో పాటు బుధవారం ఉదయానికి ఆరు లక్షల నుండి ఏడు లక్షల వరద నీరు దిగువకు విడుదల చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండటమే కాక చేపల వేటకు కానీ నదిలో పడవ ప్రయాణం చేయడం గాని ఈతకు నదిలో దిగటం కానీ చేయవద్దని తెలిపారు. లంక గ్రామాల్లో ఏదైనా ప్రమాదం సంభవించిన వెంటనే తహశీల్దార్ కార్యాలయంలో తెలియ జేయా లన్నారు. అత్యవసర సమయంలో 9908 568006 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE:: GUNTUR
CRL.MP.No.504/2025 in CC.No.11/FD/2021

Between:
M/s. Oracalas Agris (India) Pvt.Ltd., Rep. by its Director, Kondapu Srinivasarao, S/o Kondapu Tata Rao, Age 48 years, D.No.8-63-3, Vidya Nagar Colony, Visakhapatnam-530 003
...Petitioner/Claimant/3rd Party
And
The State Rep by its S.H.O, Ongole 1.Town P.S. Now CID R.O, Guntur
...Respondent/Complainant
To:
R10.Kodi Sudheer Babu,
S/o Subrahmanyam, 40 years, Padmasali by caste, R/o D.No.9-525, Police Quarters Road, Visalakshi Nagar, Vizag R/o H.No.26-352, B V Nagar, Raju Complex, Nellore (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
R11. Devaki Srikanth Gupta
S/o Harnadh Babu, 25 years, Vysya by caste R/o H.No.12-4-42, Old Bank Street, Kandukuru Town, Prakasam District (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
R13. Munaf Shaik Abdul
S/o Saheb Shaik Mohammad, D.No.31-17-164, 1, Sri Sai Residency, Block-A, Floor-3, Kumbarao Residency, Machavaram, Vijayawada City, Krishna District (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
R 30. Ch. Ravi Sankar
S/o Pandu Rangaiah, 38 years, Padmasali by caste, Seetharam Nagar, Dwarakanagar, Karnool Town (Marketing Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
R 32.T. Varada Rajulu,
S/o Varadaiah, 54 years, Padmasali by Caste, Walkers road, Nellore Town, (Marketing Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
...Accused/Respondents

The petitioner is the third party in the above numbered Criminal Petition and claim petition. The above numbered petition was filed to exclude their property from attachment. Since you have not received the notices sent by the court intentionally, this notice is being published as per the directions of the Hon'ble Court. Hence you are informed to appear before the above-named court either in person or through your pleader on **04.09.2025 at 10.30 am.** If you failed to present, it is informed through this notice that the said petition would be adjudicated ex-party and decision will be delivered.

(BY ORDER OF THE COURT)
Sri EARLE SUBRAHMANYAM,
Advocate High Court of A.P.
Visakhapatnam-530018 (AP)
Mobile: 9951956669
Place: Guntur
Date : 19.08.2025

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: GUNTUR
E.P.No. : 20 / 2023 in O.S.No. 633 / 2017

BETWEEN :
Alapati Sambasiva Rao(Died) and Others .....DHR's
And
Pusuluri Srinivasa Rao ....JDR

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు స్థిరాస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.03-09-2025**కి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గోనదలచిన వారు వాయిదారోజు **ఉ॥గం.10-30ని.**లకు పై కోర్టు వారి వద్ద హాజరై వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. మరియు ఇతర వివరాలకు డి.హెచ్.ఆర్. తరపు ప్లీడరుగారిని గాని లేదా శ్రీ కోర్టు వారి నాజర్ గారిని గాని సంప్రదించగలరు.

Schedule: Property situated in Guntur District, Prathipadu Sub-District, Yamarru Village, Survey No.126/D an extent of Ac.1.00 cents of land is being bounded by:-**East:**Land belongs to Pusuluri Brahmaiah, **South:** Bode Canal, **West:** Land belongs to Pusuluri Bhavani Sankar, **North:** Land belongs to Pusuluri Brahmaiah(Putikam) Within the above boundaries an extent of Ac.1-00 cents of land.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
డి.హెచ్.ఆర్.విలువ:9,00,000/-
అమీనా విలువ:15,00,000/-
మార్కెట్ విలువ: 9,00,000/-
వేలం తేది:03-09-2025
ఫర్ ధర్ హియరింగ్:10-09-2025

పెరవలి రమేష్, టి.యన్. మల్లేశ్వర రావు,
డి.హెచ్.ఆర్స్ తరపు అడ్వకేట్స్, గుంటూరు, సెల్: 9849614298

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, జూనియర్ డివిజన్, పొన్నూరువారి కోర్టులో
ఐ.ఎ.16/2025 ఇన్ ఇ.పి.నెం.18/2021
ఇన్ ఎ.టి.సి.నెం.2/2003

ముసునూరి సత్యనారాయణ.
ఎదిరి ...పిటీషనర్.
డా॥ తుమ్మల ఇందిరాదేవి మరియు ఇతరులు ..
...రెస్పాండెంట్స్.

టు
డా॥ తుమ్మల ఇందిరాదేవి, భర్త : వీరయ్య, నౌలూరు గ్రామము, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.

ముసునూరి సత్యనారాయణ, S/O. బసవయ్యగారు ఎ.టి.సి.నెం.2/2003 షెడ్యూలులో సర్వే నెంబరు 56/2 లో య 0.10 సెంట్లకు, సర్వే నెం.56/3లో య 0.10 సెంట్లుగా సవరణ కోరుచు పిటీషను దాఖలు చేసినందున యిందు విషయమై ఆక్షేపణలున్న 2025 సం॥ సెప్టెంబరు నెల 17వ తేది పగలు 10 గంటలకు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియ చేయడమైనది.

ముసునూరి సత్యనారాయణ,
పిటీషనరు.

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.27/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.CH.SRI RAMA MURTHY AND OTHERS ...OPPONENTS
TO
OPPONENT NO.6: MR.MOTHUKURI RANGA SWAMY, S/O.M.OBULU, OCC:PROP.M/S.M R S TAILORS, D.NO.160, AMBEDKAR COLONY, VINUKONDA. PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 5 others for recovery of Rs.71,511/- (Rupees SEVENTY ONE THOUSAND FIVE HUNDRED AND ELEVEN ONLY) and the same is posted to 30-08-2025 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.12/2025

బిట్వీన్:
జనుమల డేవిడ్ జోసఫ్ దీనదయాల్ వగైరాలు ...వాదులు
మరియు
డార్విన్ క్రిష్టినే హేమ వగైరాలు....ప్రతివాదులు
టు,
7వ ప్రతివాది: జోన్నలగడ్డ విక్టర్ పాల్, తండ్రి.జోసఫ్, నివాసం.డోర్ నెం.8-22-19/ఎ, 1/2 సీతానగర్, గుంటూరు (సిటీ & జిల్లా.)

పై నెంబరు దావాలో 7వ ప్రతివాది అయిన మీకు పై తెలిపిన కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు అందజేయగలందులకు శ్రీయుత కోర్టువారు ది.04-09-2025 నకు వాయిదా వేసియున్నారు.కనుక మీరు సదరు వాయిదా రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. అటుల కాని యెడల మీ పరోక్షమున శ్రీయుత కోర్టు వారు కేసును తీర్మానం జేయగలరు.
వాయిదా తేది:04-09-2025

దిరిశాల దేవకీనందన,
వేముల జయపాల్,
వాదుల తరపు న్యాయవాదులు, గుంటూరు.

IN THE HIGH COURT OF JUDICATURE AT AMARAVATI
Crl. R.C. No: 2098 / 2009

BETWEEN :
Vemula Madhusudhana Rao, S/o.Late Ramakrishna ...Petitioner/Accused
AND
1. Pedmallu Srinivasa Rao, S/o Surya Prakasa Rao, 2.The State of Andhra Pradesh, Rep. by its Public Prosecutor, High Court of A.P. ...Respondents
To,
Pedamallu Srinivasa Rao, S/o.Surya Prakasa Rao,R/o.Nagarampalem, Guntur, Guntur, District -A.P.

Take notice that the above Revision case has been filed in the High Court of Andhra Pradesh at Amaravati, against the judgement and sentence passed in Criminal Appeal No.192 of 2009 dated 09.12.2009 on the file of III Additional Sessions Judge, Guntur, came up for hearing on 30.07.2025. You are the 1st respondent in the above said Criminal Revision Case. The Hon'ble High Court of Andhra Pradesh, at Amravati, was pleased to order notice to you through paper publication returnable on 29.08.2025.You please present on **29.08.2025** at **10:30 am.** before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati, either in person or through an Advocale, failing which the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT

NUTHALAPATI KRISHNA MURTHY,
Counsel for Petitioner.

LOSS OF PASSPORT

I, GOTTIPATI LAKSHMI W/o Kadiyala Lalith Sagar, R/o D.No:12-1-4/1, Prakash Nagar, Narasarao pet, Palnadu Dt, AP-522601. I have lost my Original Passport No. R5919438, While Traveling in France Country on 4/07/2025, If anybody found it please inform me at the above address & Cont:7095457999.

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.32/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.T.GURU RAMA BALAJI AND OTHERS ... OPPONENTS
TO
OPPONENT NO:4. MR.KANDAKATLA SRINIVASA RAO, S/O.VENKATA NARASIMHA RAO, OCC:PROP. M/S.WORLD FASHIONS, OPP:KRISHNA MAHAL THEATRE, GUNTUR. R/O.D.NO.78-14-780, LALAPET, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent No.4 of you and 5 others for recovery of Rs.4,02,741/- (Rupees FOUR LAKHS TWO THOUSAND SEVEN HUNDRED AND FORTY ONE ONLY) and the same is posted to 30-08-2025 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT.

వేలం ప్రకటన
IN THE COURT OF THE PRL, CIVIL JUDGE (JUNIOR DIVISION) TENALI
EP 45/2025 in OS 611/2024

Between:
Tholuchuri Siva Rama Krishna .....DHR
Vs
Thullimilli Siva Venkateswara Rao ... JDR

పై నెంబరు గల ఇ.పి. లోని ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDR తాలూకు స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట ది 4-9-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు వేలం జరుపబడును. కావున వేలంపాట పాడు దలచినవారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాట నందు పాల్గొనవచ్చును.

Schedule Property:
Item No.1 Guntur District, Kollipara Regn. District, Dantaluru Village Panchayat, Dantaluru village: D.No.57/2 -Ac.2-12 cents Minjumale (total area of land) bounded-
East: Boundary of Panta Kalva
South: Property belongs to Thullimilli Nageswara Rao
West: Property belongs to Thullimilli Sambalah
North Property belongs to Thullimilli Gopi (C-Schdule)
within these boundaries agricultural land measuring Ac.0-94 cents wet land, with the land situated on the northern side of the said land having D.No. 56, 57/1,2 Irrigation of the crops is done through the crop irrigation canal along the western embankment of the land and all associated easement rights are Included.
Note: As per E.C. the J.D.R: Thullimilli Siva Venkateswara Rao, and his wife Lakshmi Tirupatamma mortgaged the schedule property to Athota P.A.C.S., So, the sale will be held subject to the said Mortgage u/doc. 339/ 185, doct. 15/2024 [(1) of SRO, Kollipara 706, dated 01-02-2024

మరియూ వివరములతో అత్తోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము నందు తుల్లిమిల్లి శివవెంకటేశ్వరరావు S/o చింతయ్య మరియు వారి యొక్క భార్య కలిసి ది. 13-02-2024 తేదిన N.C.C.O.D. పర్పస్ పథకం క్రింద తనఖా బాండ్ నెం. -15/2024 రూ. 9,00,000/-లు లోన్ మరియు ది. 28-03-2024 తేదిన S.A.O. పర్పస్ పథకం క్రింద తనఖా బాండ్ నెం.807/2013 రూ.40,000/-లు లోన్ తీసుకొనియున్నారు. దానికి గానూ ది. 28-07-2025 నాటికి క్రింద తెలిపిన విధముగా అసలు మరియు వడ్డీతో కలిపి మొత్తము రూ. 11,24,043/-లు అక్షరాల పదకొండు లక్షల ఇరవై నాలుగు వేల నలభై మూడు రూపాయలు అయినది. సదరు బాకీ షరతులకు లోబడె పాటలో పాల్గొనగలరు.

వేలంతేది : 4-9-2025
ఫర్దర్ హియరింగ్ :11-9-2025
DHR Value :Rs. 20,00,000/-
Amin Value: Rs. 35,00,000/-
Market Value Per acre 19,00,000/-
(As per M.V. Basic Register).
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

Olo. Peta Pitchaiah,
Shaik Firoz Basha,
Peta Prathyusha,
DHR తరపున అడ్వకేట్స్, తెనాలి
Cell : 9293052501.

వినుకొండలో భారీగా మెగా కిసాన్‌మేళా

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రానికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఊహించలేనంతగా సాయం అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వినుకొండ మార్కెట్ యార్డులో మెగా కిసాన్ మేళాను మంగళవారం నిర్వహించగా మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, బ్యాంకింగ్ సేవలు తదితర రంగాలకు చెందిన 150 స్టాళ్లు ఏర్పాటు చేయగా వాటిని మంత్రి పరిశీలించారు. పంటల రక్షణ, అధిక దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉద్యాన పంటల పెంపకం, డెయిరీ, పౌల్ట్రీ, చేపలు, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల్లో లాభాలు సాధించే మార్గాలపై రైతులకు అవగాహన కల్పించారు. తొలుత 350 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించగా మంత్రి స్వయంగా ట్రాక్టర్‌ను నడిపారు. అనంతరం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుకు ఎకరానికి రూ.57 వేల రాయితీ, పండ్ల తోటలకు ఎకరానికి లక్ష వరకు రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 14 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, రాయితీలు వచ్చేలా చూడాలని మంత్రిని కోరారు. వినుకొండ, పల్నాడు ప్రాంతంలో పశు సంపద ఎక్కువగా ఉందని, ఈ ప్రాంత అవసరాల కోసం వెటర్నరీ కాలేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రొయ్యల చెరువులకు విద్యుత్ రాయితీలు ఇవ్వాలన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ ఎరువులకు ఎక్కడా కొరత లేదని, రైతులెవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, డిసిసిబి పర్సన్ ఇన్‌ఛార్జి ఎం.మల్లికార్జునరావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ పాల్గొన్నారు.

వెటర్నరీ కాలేజీ ఏర్పాటు, ఉద్యాన పంటలు, రొయ్యల చెరువులకు రాయితీలు ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడుకు జీవీ విజ్ఞప్తి

శీతల గిడ్డంగి నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

ప్రజాశక్తి-ఈపూరు

జిడిసిసి బ్యాంక్ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు చొరవతో ఈపూరు సొసైటీ పరిధిలో శీతల గిడ్డంగి నిర్మాణానికి అడ్డంకులు తొలగాయని సీఈవో పి.కోటేశ్వరరావు తెలిపారు. 2023లో ఈపూరులో సొసైటీ సమీపంలో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల శీతల గిడ్డంగి మంజూరవగా ఆ మేరకు అవసరమైన భూమిని కొనుగోలు చేసినా పరిపాలన అనుమతులు రాలేదన్నారు. తాజాగా శీతల గిడ్డంగి నిర్మాణానికి రూ.11.84 కోట్లతో పాలన అనుమతుల మంజూరు పత్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్ జీవీ ఆంజనేయులు నుండి సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, డైరెక్టర్ ఐ.కోటేశ్వరరావు అందుకున్నట్లు తెలిపారు. మొత్తం నిధుల్లో రూ.2.84 కోట్లను రాయితీగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు.



వినుకొండ ఫొటో గ్రాఫర్‌కు అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా డాక్టర్ ఎస్.భగవాన్‌దాస్, బండి రాజన్‌బాబు మెమోరియల్ ఫొటోగ్రఫీ కాంపిటేషన్-2025 ఫొటోజెనిక్ ఆర్ట్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో వినుకొండ ఫొటోగ్రాఫర్ కేసనపల్లి సుబ్బారావు నలుపు తెలుపు ఒక విభాగంలో 'బుల్ కాంపిటేషన్' ఫొటోకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డు దక్కింది. ఆయన్ను పట్టణంలోని ఫొటోగ్రాఫర్లు, అసోసియేషన్ కార్యదర్శి రాయల శ్రీకాంత్, యార్లగడ్డ బుజ్జి, గోవడా శ్రీనివాసరావు, బ్రహ్మం,శ్యామ్, సీపీ కన్నయ్య, బాజి అభినందించారు.

సంక్షేమ హాస్టళ్లలో సిపిఎం పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి : ధరణికోటలోని ఎస్సీ, బీసీ బాలుర హాస్టళ్లను సిపిఎం నాయకులు మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆహారము, తాగునీరు, విద్యార్థులుండే గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని వార్డెన్‌ను సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు కోరారు. వానల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఎఎన్‌ఎంను కోరారు. హాస్టల్లో బ్లీచింగ్, హాస్టల్లో చుట్టుపక్కల మురుగు కాల్వల్లో దోమలు వృద్ధి చెందకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. దురలవాట్లకు లోనవకుండా శ్రద్ధగా చదవాలని, పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

అంగన్వాడీ యూనియన్ ఈపూరు ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఈపూరు

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షులుగా ఎన్.రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా జి.ఆదిలక్ష్మి, కార్యదర్శిగా ఎ.వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా పి.సలోమి, ట్రెజరర్‌గా ఎస్.సరోజినితో పాటు 13 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎఫ్ఆర్ఎస్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం నిరసన దినాన్ని జయప్రదం చేయాలన్నారు. అనంతరం వేతన పెంపుదల, గ్రాట్యుటీ పెన్షన్, నిర్బంధ ఎఫ్ఆర్ఎస్ ఉపసంహరణ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఒ వాణికి అందజేశారు.

ఓట్ల చోరీపై కాంగ్రెస్ కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఓట్ చోరీ ఘటన దేశాన్ని కుదిపేస్తోందని, నిష్పక్షపాతంగా పని చేయాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపి కుమ్మక్కై చేసిన అతిపెద్ద కుంభకోణం రాహుల్ గాంధీ బయట పెట్టడంతో వెలుగుచూసిందని కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో మంగళవారం కాగడాలతో నిరసన ప్రదర్శన చేశారు. అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ గోద్రా, పుల్వామా, ఎలెక్టోరల్ బాండ్స్, మణిపూర్ ఘటనలు మరువక ముందే బిజెపి ఓటు హక్కులను కాలరాసేలా ఓట్ల దొంగతనానికి పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు చోరీ రాజ్యాంగం మీద జరిగిన దాడి అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. ఓట్ చోరీకి సంబంధించి ఎలక్షన్ కమిషన్ హేతుబద్ధమైన స్పష్టమైన ఆధారాలు, సమాచారం ఇవ్వకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. రైలు ప్రమాదాలు, బ్రిడ్జిలు కూలిపోవటం, అబద్ద ప్రచారాలు చేయటం, నిరుద్యోగం, రైతు నల్ల చట్టాలు, ఆకలి చావులు, అత్యాచారాలు, హత్యలు, మత కలహాలతో బిజెపి ప్రభుత్వంలో ప్రజల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయన్నారు. కార్యక్రమంలో నాయకులు మదన్ మోహన్‌రెడ్డి, ఎం.రాధాకృష్ణ, బి.రామాంజనేయులు, రామచంద్రారెడ్డి, చుక్కా చంద్రపాల్, గంటా గోపి, ఎస్ఎం.బాషా, నాగూర్ పాల్గొన్నారు.

సాగర్ 26 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువ నుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం వచ్చిన నీటిని వచ్చినట్లు డ్యామ్ 26 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 584.60 అడుగులవద్ద ఉంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 296.2810 టీఎంసీల నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,292 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 7528 క్యూసెక్కులను, ఎడమ కాల్వ ద్వారా 4949 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులను, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తంగా 4,09,791 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

కౌల్దార్లకు పంట రుణాలు, పెట్టుబడి సాయం ఇవ్వాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భూ యజమాని అనుమతితో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌల్దార్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవనూ వర్తింపజేయాలని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కౌలురైతుల సమస్యలపై ఈనెల 25న చలో కలెక్టరేట్ నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలోని జగ్గాపురం, జాలాది, సందెపూడి, తుర్లపాడు, కారుచోల, వంకాయలపాడు, ఉన్నవ, యడ్లపాడు, మైదవోలు, లింగారావుపాలెం, సొలస తదితర గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కౌల్దార్లకు అన్ని సచివాలయాల వద్ద దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ.2 లక్షల వరకు వడ్డీలేని పంట రుణాలివ్వాలని కోరారు. ఈ-క్రాప్‌లో కౌల్దార్లను నమోదు చేసి ఉచిత పంటల బీమా అమలు చేయాలన్నారు. ఈ అంశాలపై నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద ధర్నాకు కౌల్దార్లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతుసంఘం నాయకులు ఎన్.కాళిదాసు మాట్లాడుతూ ఢిల్లీ రైతుల ఉద్యమం, పొగాకు కొనుగోలు కోసం రైతుల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కౌలురైతులు కూడా ఉద్యమించాల న్నారు. కౌలు రైతులు లేనిదే వ్యవసాయం ఉండదని, వారికి భూ యజమానులు సహకరించడం వల్ల ఇబ్బందేమీ ఉండదని చెప్పారు. కార్యక్రమంలో పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

25న చలో కలెక్టరేట్ జయప్రదం కోసం పలు గ్రామాల్లో ప్రచారం

పొగాకు కొనుగోలులో ప్రభుత్వం చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి..

ప్రజాశక్తి - పెదకాకాని

నల్ల బర్లీ పొగాకు పండించిన రైతులు గిట్టుబాటు ధర రాకపోగా కనీసం కూలి ఖర్చులు కూడా రావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. స్థానిక పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్ద నుండి పొగాకు కొంటామని చెప్పి దానిని గ్రేడులుగా విభజించి కొనే ప్రయత్నం చేస్తుందని, పొగకు నాణ్యతను బట్టి ధరలు రూ.12 వేలు, 9వేలు, 6వేలుగా విభజించారని తెలిపారు. అయినప్పటికీ కొన్ని పొగాకు చెక్కులను నాసిరకం అని కొనకుండా వెనుకకు పంపించడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారన్నారు. నల్ల బర్లీ పొగాకు వచ్చిన అరాకొర ధరకు రైతులు అమ్మినప్పటికీ నేటికీ వారి ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తెచ్చిన పొగాకు వెనక్కి తీసుకెళ్లమనడంతో వచ్చే డబ్బులు తిరిగి పొగాకు రవాణా ఖర్చులకు సరిపోయేలా ఉన్నాయి అన్నారు. పొగకు పండించడానికి రైతుకు ఎకరాకు సుమారు రూ. లక్ష ఖర్చు అవ్వగా దానిలో సగం కూడా రైతుకు అందే విధంగా లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలని పాశం రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండలం యనమదలకు చెందిన రైతు, బైనబోయిన వేణుగోపాలరావు, గుంటూరు రూరల్ మండలం గొర్రెలవారిపాలెంకు చెందిన నార్నె సాంబశివరావు మట్లాడుతు దాదాపు ఇద్దరూ 50 చెక్కులు తీసుకువచ్చామని, వాటిలో 15 నాసిరకం అంటూ వెనక్కు పంపించారన్నారు. మిగిలిన వాటిలో కూడా మూడు రకాలుగా ధరలు కట్టి ఇచ్చారని సిపిఎం నాయకులకు తమ ఆవేదన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, రైతులు కె.వెంకట సుబ్బారావు, డి.అనిల్ కుమార్, పి.రామారావు, ఎం వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

రైతులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న పాశం రామారావు

వరద బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలి


పెదకాకానిలో

ప్రజాశక్తి - పెదకాకాని

గత వారం జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే రూ.10 వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు.ఈ మేరకు పెదకాకానిలో తహశీల్దార్ పి.కృష్ణ కాంతుకు రైతులతో కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మండలంలోని రైతులు, కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల పంటలు వేసిన రైతులు నష్టపోయారని ముఖ్యంగా వరి పంట ఒకటికి రెండుసార్లు సుమారు రూ. 20వేలు పెట్టుబడి పెట్టి వేస్తే అది నీటిపాలైందన్నారు .సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఇటీవల అధిక వర్షాలు వరదల్లో నష్టపోయిన పంటకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గుంటూరు ఛానల్ కొండవీటి వాగు ఇతర పంట కాలవలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కోరారు. రైతు సేవ కేంద్రాల్లో విత్తనాలు ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పెదకాకాని తహశీల్దార్ కృష్ణ కాంత్ స్పందిస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఉల్లంగుల శివయ్య తన్నీరు సాంబశివరావు చెన్నం మోహన్ పసుపులేటి రఘు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి

భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పరిహారం ఇప్పించాలని కోరుతూ మంగళవారం రూరల్ గ్రామం నందివెలుగు సచివాలయంలో కార్యదర్శి బి హేమకుమారికి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం సమర్పించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున


తెనాలలో

పరిహారం అందించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంక్ రుణాలు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కూచిపూడి వెంకయ్య, షేక్ షబ్బీర్, ఎ నాగేశ్వరరావు, గవిని అంకమ్మరావు, మురికిపూడి మోహన్ రావు, ఎం విశ్వనాథ్ శర్మ, సతీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని , కౌలు రైతులను ఆదుకోవాలని, యూరియాను సబ్సిడీ కింద అందరికీ అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి రూరల్ మండలం కాజ గ్రామంలో సచివాలయం వద్ద రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలు వల్ల కాజా. గ్రామంలో గుంటూరు ఛానల్ కట్ట గండుపడటం వల్ల పొలాల్లోకి నీరు వచ్చి విపరీతంగా నష్టం జరిగిందని ఇప్పటికే రెండుసార్లు వెదబెట్టి నష్టపోయారని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరొకసారి నష్టపోయారని విమర్శించారు .గతంలో అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు కట్టలు బాగు చేయాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం సరైన రీతుల్లో స్పందించలేదని కొద్దిపాటి వర్షానికి మురుగు వచ్చి కాలువలకు గండులు పడుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుంటూరు ఛానల్ ను పటిష్టవంతంగా కట్టలు బాగు చేయాలని కోరారు. నంతరం సచివాలయం అధికారికి వినతి పత్రం ఇవ్వడం


కాజలో

జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహిళా కన్వీనర్ బి. కోటేశ్వరి నాయకులు మేడా శివయ్య,యం. అరుణ,పి. అప్పారావు, రైతు సంఘం నాయకులు గాదే మాధవరెడ్డి కారుమూరి గోపాల్ రెడ్డి, బి. సత్యమారెడ్డి , సిహెచ్. వెంకటరామయ్య, భవనం రామారావు ,సిహెచ్. కుమారస్వామి, డి .నరసింహారావు, యం. నాగేశ్వరరావు,ఈ. బ్రహ్మారెడ్డి , తాడిబోయిన నాగేశ్వరరావు, అప్పికట్ల రంగారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

రాష్ట్రవ్యాపితంగా కౌలు రైతుల సమస్యల పరిష్కారం కొరకు దుగ్గిరాల సచివాలయ అధికారి వారికి విమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం దుగ్గిరాల మండల అధ్యక్ష కార్యదర్శులు మన్నవ నాగమల్లేశ్వరరావు భీమవరపు అమ్మిరెడ్డి ఇరువురు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కౌలు రైతులందరికీ ఒకేసారి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉన్నం సురేష్ , ఉన్నం రవి కిషోర్, మైలా పూర్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో

చిన్నపాటి వర్షానికే చిత్తడి..

రాజధాని గ్రామాల్లో మురుగునీటి పారుదల అస్తవ్యస్తం

రోడ్లు, నివాసాల మధ్య నిలిచిన నీరు

రాయపూడిలో ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి -తుళ్లూరు : ' రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో నీరు రోడ్లు,నివాసాల మధ్య నిలిచిపోయింది. 'ప్రణాళికా బద్ధంగా, సరైన అంచనాలతో నీరు నిల్వ ఉండకుండా పారుదల సక్రమంగా జరిగేలా అధికారులు రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. పంచాయతీ, మండల పరిషత్,ఉపాధిహామీ పథకం నిధులున్నాయి. ఇన్ని ఉన్నా దశాబ్దాలుగా గ్రామాల్లో సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేదు. ఇష్టారాజ్యంగా రోడ్లు నిర్మించి మురుగుకాల్వలు నిర్మించకుండా చేతులెత్తేయడంతో నీరు నిలిచిపోతోందని ప్రజలు మండిపడుతున్నారు. కొద్ది రోజులు వర్షం కురిస్తే గ్రామాలు మురికికూపాలుగా మారుతున్నాయి. రోడ్లపై నీళ్ళల్లో నడవాల్చి రావడం, మురుగునీరు నిల్వవల్ల రోగాల బారిన పడటం ప్రతి సీజన్లో జరుగుతోందని వాపోతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి పాలవాగు పొంగి నీరు బోరుపాలెం, అబ్బరాజు పాలెం, రాయపూడి గ్రామాల్లోకి చేరింది. రోజులు గడుస్తున్నా నీరు ముందుకు ప్రవహించక పోవడంతో పాటు అడపా దడపా కురుస్తున్న వానలతో నీరు మరింత వచ్చి చేరుతోంది. దీంతో దోమలు పెరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు హడలిపోతున్నారు. 2014 -19 టిడిపి పాలనలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో పాటు సి ఆర్ డి ఎ కేటాయించిన సొమ్ముతో గ్రామాల్లో పెద్దఎత్తున సిసి రోడ్లు నిర్మించి సైడ్ కాల్వలు నిర్మించక పోవడంతో వర్షం వస్తే నీరు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలంటూ ప్రదర్శనలతో సరిపెడుతున్నారే తప్ప మురుగునీటి పారుదల కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. డిపిఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను రూపొందించి అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, ఆదిశగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని రాజధాని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

బోరుపాలెంలో ఇళ్ల మధ్య రోడ్డుపై నిలిచిన నీరు..

ఫిలాటలీ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టల్ శాఖ నిర్వహించే ఫిలాటరీ స్లాంప్ కలెక్షన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించటానికి దీన్‌దయాళ్ స్పర్ష్ యోజన 2025 ఫిలాటరీ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 5శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్రతి తరగతి నుండి 10 మంది విద్యార్థుల చొప్పున 4 తరగతుల నుండి 40 మందిని ఎంపిక చేసి, నెలకు రూ.500ల చొప్పున సంవత్సరానికి 6వేలు స్కాలర్‌షిప్ అందిస్తారన్నారు. మొదటి విభాగంలో సెప్టెంబర్ 30న రీజనల్ స్థాయిలో జరిగే రాతపరీక్షల్లో ఒక ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 50 ప్రశ్నలకు 50 మార్కుల మల్టీపుల్ ఛాయస్ ప్రశ్నలు ఉంటాయన్నారు. కరంట్ అఫైర్స్, హిస్టరీ, సైన్స్, స్పోర్ట్స్, జాగ్రఫీలో ఒక్కో సబ్జెక్టుకు 5 మార్కుల చొప్పున , లోకల్ ఫిలాటలిలో 10 మార్కులు, నేషనల్ ఫిలాటలీలో 15 మార్కులు చొప్పున నిర్ణయిస్తారని తెలిపారు. మొదటి విభాగంలో ఉత్తీర్ణులు అయిన వారికి రెండో విభాగంలో ఫిలాటలీ ప్రాజెక్ట్ పరీక్ష నిర్వహిస్తారన్నారు. పాఠశాలలో ఎంతమంది పాల్గొంటారో వారి పేర్లను నమోదు చేసి, స్కూల్ నుండి పోస్ట్ మాస్టర్ జనరల్ విజయవాడ, 520003కి ఫిలాటలీ స్టాంప్స్ అతికించిన కవరును సెప్టెంబర్ 16లోగా చేరే విధంగా పంపించాలన్నారు. అప్లికేషన్‌ఫారంతోపాటు, గత సంవత్సరం మార్కుల లిస్టు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, పాఠశాల నుండి ధృవీకరణ పత్రం జత చేయాలన్నారు.

24న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు లోయర్‌గ్రేడ్ థియరీ పరీక్షలు ఆదివారం గుంటూరులోని సెయింట్ జోసఫ్స్ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారక్షుదయం 11 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. రెగ్యులర్ విద్యార్థులు, ఒకసారి తప్పిన విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టిక్కెట్లు www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టిక్కెట్లతో పాటు, ఏదైనా ఒక ఫొటోతో ఉన్న గుర్తింపు కార్డు తమతోపాటు పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాని సూచించారు.

ఐదు నెలల శిశువుకు లివర్ మార్పిడి

ప్రజాశక్తి- తాడేపల్లి

మణిపాల్ హాస్పిటల్‌లో కేవలం ఐదు నెలల పసికందుకు విజయవంతంగా (లివర్ ట్రాన్స్ ప్లాంట్) లివర్ మార్పిడి చికిత్స మణిపాల్ డాక్టర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక మణిపాల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లివర్ ట్రాన్స్ ప్లాంట్ ప్రోగ్రాం హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చరియన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత పిన్నవయస్కులైన బిడ్డలకు చేసిన ఆపరేషన్లు 90శాతం సక్సెస్ రేట్ సాధించినట్లు తెలిపారు. పిల్లల లివర్ మార్పిడి శస్త్ర చికిత్స డాక్టర్ల బృందం అత్యంత నైపుణ్యంతో చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఇలాంటి సెంటర్లు ఐదు నుండి ఏడు మాత్రమే ఉన్నాయని, మణిపాల్ ఒకటని పేర్కొన్నారు. మరో చిన్నారికి లివర్ మొత్తం వ్యాపించిన హేపటో బ్లాస్ట్రోమా అనే క్యాన్సర్ కారణంగా, ఆపరేషన్ పనిచేయని నేపథ్యంలో కీమోతెరిపి తో పాటు ట్రాన్స్ ప్లాంట్ చేసి ఆ బిడ్డను మరల ఆరోగ్యవంతంగా చేయగలిగామని తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ కోస్తా తీర ప్రాంత ప్రజలకు అందుతున్న సేవలు తోపాటు సౌత్ ఏషియన్ భాగస్వామ్యంతో చాలా తక్కువ కాలంలోనే లివర్ వ్యాధుల కు చికిత్సలో సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ గా నిలవడం తమకు గర్వకారణంగా ఉందని వెల్లడించారు. ఇప్పటివరకు వందకు పైగా లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ఆపరేషన్ విజయవంతంలో డాక్టర్లు రవికుమార్, ఉదయ్ బేతపూడి(పీడియా ట్రీసినియన్లు) దినేష్ గోంట్ల, అరవింద్ గోగినేని (ఇంటెన్సీ విస్టులు), రాజేష్ బత్తిన, రాజేష్ చంద్ర (గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు) మీరందరూ కలసి ప్రొఫెసర్ చేరియన్ సర్జికల్ టీం తో కలిసి సమన్వయంతో, అత్యంత నైపుణ్యం కలిగిన ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్సను పూర్తి చేశారు.

ముస్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి - మాచర్ల

ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబును మంగళవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ డి.వేణుబాబు మాట్లాడుతూ తోటి అధికారులు, సిబ్బందికార్మికులు సమిష్టి కృషి ఫలితంగా తనకు ఈ అవార్డు వచ్చినట్లు చెప్పారు. ప్రజలకు మరింత మేలైన సేవలు అందిస్తామని చెప్పారు. పుర పాలక సంఘ రెవిన్యూ సిబ్బంది, ఆర్‌ఓ, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ వెంకటేశ్వరుకు ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న ఇమ్రాన్

టిఎంఐ గ్రూప్‌తో కృష్ణవేణి కళాశాల ఒప్పందం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రముఖ టిఎంఐ గ్రూప్ వారితో సిఎస్ఆర్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్‌తో పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఒప్పంద పత్రాన్ని మంగళవారం కళాశాలలో టిఎంఐ సంస్థ హైదరాబాద్ సీనియర్ మేనేజర్ షేక్.ఇమ్రాన్ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ ఒప్పందంలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులకు కావాల్సిన టెక్నికల్ స్కిల్స్ ట్రైనింగ్ జావా, పవర్-బి, జెనెరేటివ్ ఏఐ-డిజిటల్ మార్కెటింగ్, బ్యాంకింగ్ రంగాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. తద్వారా తమ విద్యార్థులకు బహుళ జాతి కంపెనీలలో ఉపాధి అవకాశాలు సులభంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో టిపిఓ ఎం.బాల కోటేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ వై.యోగేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టణ ప్రణాళికాధికారిపై చర్యలు తీసుకోండి

అమరావతి రజక ఐక్యవేదిక, ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రజకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరసరావుపేట మున్సిపల్ పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్యపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద రజక ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఉదయగిరి వెంకటస్వామి, ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి షేక్. మస్తాన్‌వలి, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు బుదాల బాబురావు డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ కోటప్పకొండ రోడ్డులోని అన్నపూర్ణ రజక అన్నదాన సత్రం భూమిని పట్టణానికి చెందిన షాపింగ్ మాల్ నిర్వాహకులు కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన స్థలాన్ని సత్రం నిర్వహణ కోసం తిరిగి రజకులకు అప్పజెప్పాలన్నారు. దీనిపై నాలుగు నెలలుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా టిపిఓ స్పందించ లేదన్నారు. కాగా మున్సిపల్ కమిషనర్ చెప్పిన ప్రకారం తాము టిపిఓ సాంబయ్యని కలువగా ఆయన అనామకులకు స్థలాలు ఇస్తారా అంటూ తమను హేళనగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత ్రావుకు వినతిపత్రం అందజేశారు. రజకసంఘం నాయకులు సత్యం కోటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

భూసార పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తున్న జగ్గారావు

భూసార పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పంట కాలం పూర్తయిన తర్వాత పొలంలోని వ్యర్థాలను గతంలో ఓ చోట కుప్పచేసి నిప్పుపెట్టి కాల్చడం, మితిమీరిన రసాయన ఎరువుల వినియోగం వలన భూమి లోని సూక్ష్మ పోషకాలు అంతరించి భూమి సహజ స్వభావాన్ని కోల్పోతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు అన్నారు. మంగళవారం నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న భూసార పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ని నమూనాలు సేకరించారు ఎన్ని పత్రాలు మంజూరు చేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించేలా అవగాహన పెంపొందించాలన్నారు. ప్రస్తుతం ఆధునిక యంత్రాల వల్ల ఆయా పంటలు సాగు చేసిన రైతులు పంటలోని వ్యర్థాలను పొలంలోనే ఉంచాల్సి వస్తుందని ఇది కొంత వరకు భూమికి మేలు చేస్తుందన్నారు. మిరప, పత్తి, మొక్కజొన్న ఇతర పంట వ్యర్థాలను రొటేవేటర్ ద్వారా పొలంలోనే కలియ దున్నేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నేల కలియ దున్నడం మొదలు పెట్టిన కొంత వ్యవధిలోనే కొంగలు చేరి భూమి నుండి బయటకు వచ్చిన క్రిమి కీటకాలను తింటాయని తద్వారా అనంతరం సాగు చేయబోయే పంటలకు చీడ పీడలు, పురుగుల సమస్య తగ్గడమే కాకుండా పంటలో వ్యర్థాలు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు.

ఏడిఏ కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. పంట వ్యర్థాలు దుక్కిలో కుళ్లి సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందని ఈ విధానాలతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. భూసార పరీక్షలు చేయించడం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడి వస్తుందన్నారు. భూసార పరీక్షల ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లోని నత్రజని, భాస్వరం, పొటాష్ లభ్యత తెలుసుకుని భూమిలోని లోపాలను అధిగమించి తద్వారా తగిన మోతాదులో ఎరువులు, పురుగు మందులు వినియోగించవచ్చని చెప్పారు. ప్రతి 3 ఏళ్లకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట, రొంపిచర్ల మండలాల వ్యవసాయ అధికారులు ఐ.శాంతి, శివ లలిత, భూసార పరిశోధన కేంద్రం అధికారి పి.యాకోబు,ఏఇఓలు నాగేశ్వరావు, విజయదుర్గ, బ్రహ్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

యోగ పోటీల్లో ప్రతిభ చాటిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గుంటూరు లో నిర్వహించిన యోగ పోటీలలో పిడుగురాళ్ల ఆక్స్‌ఫర్డ్ ద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల యాజమాన్యం మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 10-12 సంవత్సరముల విభాగంలో ఎం.శ్రీను గోల్డ్‌మెడల్, ఎస్.ప్రశాంత్‌కు సిల్వర్ మెడల్ సాధించారని, అలాగే 12-14 సంవత్సరాల విభాగంలో మనిదీప్ బ్రాండ్ మెడల్, వి సల్మాన్ నాలుగో ర్యాంక్ సాధించారని తెలియజేశారు. 14-16 సంవత్సరాల విభాగంలో వెంకట కార్తిక్ గోల్డ్ మెడల్ బాల మహేష్ సిల్వర్ మెడల్ గెలుపొందారనీ, ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికయ్యారని తెలిపారు. వీరందరూ సెప్టెంబర్ నెలలో పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే పోటీలకు హాజరవుతారని తెలిపారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ బొల్లా గిరిబాబు అభినందనలు తెలియజేశారు.

కవి కమలారామ్‌కి "తెలుగు తేజం అవార్డు"

ప్రజాశక్తి - వినుకొండ

అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన 'తెలుగుతేజం' పురస్కారానికి వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షులు, రచయిత జి.కమలారామ్‌ని ఎంపిక చేసి ఆహ్వానం పంపామని ప్రతాప్ తెలిపారు. ఆగస్టు 31వ తేదీన నరసరావుపేటలో నిర్వహించే తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు భాష సంబరాలు కార్య క్రమంలో ఈ అవార్డును అందిస్తామని ఈశ్వరి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సాహితీ రంగంలో కళారంగంలో సేవలు చేస్తున్న రచయితలకు ఈ అవార్డును ప్రకటిస్తున్నామని శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి తెలిపారు. ఇప్పటికే కవిరత్న, కళారత్న, సాహితి రత్న, నంది అవార్డులు పొందినకమలారామ్‌ను అవార్డుకు ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక వారికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డుకు ఎన్నికైన కమలా రామ్‌ని మిత్రులు, కవులు, జన విజ్ఞాన వేదిక నాయకులు, పుర ప్రముఖులు, జాషువాసమాఖ్య సభ్యులు అభినందించారు.

కమలా రామ్

ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని లాయర్స్ స్ట్రీట్‌లోని ఎస్ఆర్ కలర్ ల్యాబ్‌లో 186వ ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేసనపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫొటోగ్రాఫర్లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న జరుపుకుంటున్నామన్నారు. ఫొటోగ్రఫీ ఫొటో తీయడమే కాదు.. మధురమైన క్షణాలను నిలబెట్ట గలిగే ప్రత్యేకమైన కళ అన్నారు. సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వై.బుజ్జి, శ్యామ్, శ్రీనివాస్, బ్రహ్మం, సీపీ కన్నయ్య, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ డే సదర్భంగా అమ్మ సేవా నిలయంలోని వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు ఫోటో కెమెరా సృష్టికర్త డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ జిలాని అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఫొటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ల అవసరం ఆవశ్యకత ఉన్నదన్నారు. కార్యదర్శి డిబిజి తిలక్ మాట్లాడుతూ

డాగురె చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు

ఫొటోగ్రఫీ ఎంతో గొప్ప కళ అన్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ రామకృష్ణ మాట్లాడారు. కార్యదర్శి డిబిజీ తిలక్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, సిసి సాంబయ్య, జి సుధీర్, బి రవి, గేరా చంటి, నరసింహారావు, వెంకట్ బి. రామాంజనేయులు, వెంగళరెడ్డి, నాగార్జున, బాలరాజు, సి. శీను, కిషోర్, బుజ్జి, ఆంజనేయులు, గుల్జార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ కార్యాలయంలో పలువురు ఫొటోగ్రాఫర్లను సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు కోకటి నాగేశ్వరరావు, బిరుదురాజు విజయరాజు, కన్నెగంటి మధు, తుల్లిమిల్లి చంటిని సత్కరించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొని ఫొటోగ్రఫీ ప్రాముఖ్యతను వివరించారు. క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, క్లబ్ సభ్యులు, ఫొటోగ్రాఫర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

కళాపరిషత్ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రజానాటిక కళాపరిషత్ నూతన కార్యాలయాన్ని, కళాపరిషత్ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే సి ఆదినారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేసిందన్నారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు కళల పట్ల మక్కువ ఉందని అన్నారు. రెండవసారి తనకు నాటిక అకాడమీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, ప్రాతూరు టిడిపి అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస రావు, బిజెపి నాయకులు రామకృష్ణ, కోగండిప్రసాద్, గొర్ల వేణు గోపాల్‌రెడ్డి, పి.నాగేశ్వరరావు, కే.సత్యనారాయణ, సిహెచ్ సాంబశివరావు, రంగనాయకులు, రత్తయ్య పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల న్యాయ సదస్సు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని సింగు మినీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన విద్యుత్ వినియోగదారుల న్యాయ సదస్సులో కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ పాల్గొని పలు సమస్యలను విశ్రాంత న్యాయమూర్తి, సిజిఆర్ ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ దృష్టికి తీసుకు వచ్చారు. పట్టణంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు వినియోగ దారులఅనుమతి లేకుండా ఏర్పాటు చేయకూడదని, నెహ్రూనగర్ మధ్యనగర్ గుర్రాల చావిడి ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్య ఉందని పేర్కొన్నారు. విద్యుత్ ఎమర్జెన్సీ కాల్స్‌కు సంబంధిత అధికారులు ఎవరూ కూడా సత్వరమే స్పందించడం లేదని ఫిర్యాదు చేశారు. విద్యుత్‌షాక్ వల్ల చని పోయిన వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని కోరారు. విద్యుత్ బిల్లులు కట్టించుకునేందుకు ఆదనపు కౌంటరును ఏర్పాటు చేయాలని, విద్యుత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని తర లించి నూతన బిల్డింగుకు అనుమతివ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని ఇమ్మానియేల్ సూచనల మేరకు సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ అజయ్‌కుమార్‌కు అందించారు.

ఎరువుల నిల్వలను పరిశీలన

ప్రజాశక్తి - నకరికలు

ఎరువులను ఎమ్మార్పీ ధరకు మించి అమ్మితే సంబంధిత దుకాణాలపై ఎఫ్‌సిఓ 1985 చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ నకరికల్లు మండలంలో 834 హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, ఇతర పంటలు సాగు చేశారని తెలిపారు. పంటలకు కావలసిన ఎరువు నిల్వలు మండల పరిధిలోని దుకాణాలలో1614.92 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవే కాకుండా మార్క్ ఫెడ్, సొసైటీలు, రైతు సేవా కేంద్రాల ద్వారా మరో రెండు రోజుల్లో 300 టన్నుల యూరియా, 200 టన్నుల డిఏపి, 50 టన్నుల, పొటాష్, అందుబాటులో ఉంటాయని రైతులకు తెలిపారు. అనంతరం గుండ్లపల్లి, బాలాజీ నగర్ తండా గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ప్రభాకర్ గౌడ్, డీలర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తమ్మవరం గ్రామంలో మంగళవారం కాటూరి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బాజీ సలాం, మండల పార్టీ అధ్యక్షలు ఎటుకూరి బ్రహ్మయ్య, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్థిమళ్ళ రమేష్, క్రోసూరు మాజీ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, జిల్లా రైతు కార్యదర్శీ బాష్యం ఆంజనేయులు, మాజీ ఏంపిపి గళ్ళా బాబు, క్లస్టర్ 7 షేక్ అజిముల్ల, తమ్మవరం నాయకులు కెలం నాగేశ్వరరావు, ఎంపీటీసీ సాంబశివరావు,గంటా రాంబాబు, పసుపులేటి మల్లేశ్వరరావు, కెలం గోపాలరావు, షేక్ నన్నే, గోగులపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

7

గుంటూరు

బుధవారం 20 ఆగస్టు 2025

రహదారికి మరమ్మతులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

అత్యంత అధ్వాన్నంగా ఉన్న రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారికి మరమత్తు నిర్వహించాలని స్థానిక ప్రజలు స్టేషన్ సూపరింటెండెంట్ టి.శ్రీనివాసరావుకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. విజయవాడ గూడూరు మార్గాల మధ్య మూడో రైల్వేలైను నిర్మాణంలో భాగంగా కావలసిన మెటీరియల్స్ స్టేషన్ వద్ద నిలువ చేశారు. ఈ మెటీరియల్స్ తరలించే క్రమంలో భారీ వాహనాలు ఈ రహదారిపై తిరగడంతో ఇటీవల కురిసిన వర్షాలకు మార్గం కృంగి బురదమయంగా మారింది. ఈ మార్గం ద్వారా వెళ్లే ప్రజలు, రైల్వే అధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్పందించిన రైల్వే సూపరింటెండెంట్ విషయం పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని తెలిపారు. బుస్సా వరప్రసాద్ కే.వెంకటేశ్వర్లు కె.బాపయ్య చౌదరి సిహెచ్ సాంబశివరావు షేక్ మీరా, ఎస్.కే.బాజీ, జి.బుజ్జి. డి అంకమ్మరావు నాగు కోటేశ్వరావు జి.ప్రసాద్ పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

ప్రజాశక్తి మంగళగిరి

సుధాకర్ రావు

మంగారావు

మంగళగిరి పట్టణ గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం గౌడ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నట్లు అధ్యక్షులు రేఖ సుధాకర్‌రావు తెలిపారు. 11మందితో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యదర్శిగా వాకా మంగారావు, ఉపాధ్యక్షులుగా కంచర్ల ఆంజనేయులు, సహాయ కార్య దర్శులుగా రేఖ విజయ్‌కుమార్, వై.మాధవరావు, కోశాధికారిగా వై.అర్జున్‌రావు, సభ్యులుగా రేఖరాఘవ, వి.సతీష్ కుమార్, కే.లక్ష్మయ్య, పి.జయ ప్రకాష్‌ను ఎన్నుకున్నట్లు సుధాకరావు తెలిపారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన కార్యదర్శి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. సుబ్బరత్నమ్మ సందర్శించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. శాఖ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు చదువుకుని పోలీస్ కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన వారిని శాలువాతో సత్కరించారు. మంగళగిరి గ్రంథాలయ అధికారి ఎన్.ఆరోగ్యం, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూరపాటి మాబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలం బేతపూడి గ్రామంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నూతన అధ్యక్షుడిగా కూరపాటి మాబు బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా పొనుగుపాడు గ్రామానికి చెందిన పచ్చా సుబ్బారావు, యర్రగుంట్లపాడుకు చెందిన శివాలశెట్టి నాగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. గుం టూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్య క్రమంలో జన సేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి మంత్రి లోకేష్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.2.50 లక్షలు అందజేశారు. నార్త్ అమెరికాలోని కోస్తారియాలో ఈ నెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు జరుగుతున్న అంత ర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు మన దేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఇందుకు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆర్థిక సాయం చేయాలని కోరారు. మంగళవారం ఫ్రైడ్‌ఆఫ్ మంగళ గిరి పేరుతో రూ.2.50లక్షలను స్థానిక నాయకుల ద్వారా సాదియా అల్మాస్‌కు అందజేయించారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ షేక్ సంధాని, మంగళగిరి మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసాపద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తోట సాంబ శివరావు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నివారణా చట్టంపై అవగాహనా సదస్సు

రాయపాటి శైలజను సత్కరిస్తున్న డాక్టర్ సుబ్బారావు, తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

లైంగిక వేధింపుల నివారణ చట్టం-2013 గురించి కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో మంగళవారం ఉమెన్ డెవలెప్‌మెంట్ సెల్, మార్పు ట్రస్ట్, పాయింట్ మీడియా సంయుక్త అధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పని, చదువుకునే ప్రదేశాలలో మహిళల భద్రత, లింగ సమానత్వం గురించి అవగాహన కల్పించారు. హైకోర్టు న్యాయవాది అనుపమ దార్ల, మార్పు ట్రస్ట్ డైరెక్టర్ రావూరి సూయిజ్ గౌరవ అతిథులుగా పాల్గొని లైంగిక వేధింపుల నివారణ చట్టం-2013 గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యా ర్థులు, ఉద్యోగులు, న్యాయనిపుణులు, సామాజిక కార్యకర్తలు కలిసి చట్టంలోని నిబంధనలు, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడంలో సంస్థల బాధ్యతలను చర్చించారు. రాయపాటి శైలజ మాట్లాడుతూ 10 మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటును లైంగిక వేధింపుల నివారణ చట్టం-2013 చట్టం తప్పనిసరి చేస్తుందని తెలిపారు. ఫిర్యాదులను దాఖలు చేయడానికి చట్టపరమైన విధానాలు, వేధింపులను నివారించడంలో యజమానుల పాత్ర, దర్యాప్తులో గోప్యత ప్రాముఖ్యతను వివరించారు. అనుపమ దార్ల మాట్లాడుతూ నిజజీవిత అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో వర్శిటీ కార్యదర్శి కోనేరు కాంచనలత, వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్‌చాన్సులర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఉమెన్ డెవలెప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూత్ రమ్య, కోకన్వీనర్ డాక్టర్ కె.సోని పాల్గొన్నారు.

ఫౌండేషన్ శిక్షణ ... ఎంపీడీవోల క్షేత్ర పర్యటన

ప్రజాశక్తి - చేబ్రోలు

మొక్కలు నాటుతున్న ఎంపిడీవోలు

కొత్తగా నియమితులైన మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఫౌండేషన్ శిక్షణలో భాగంగా మంగళ వారం క్షేత్ర పరిశీలన కోసం చేబ్రోలు మండలంలో పర్యటించారు. మండల కేంద్రమైన చేబ్రోలు, వడ్లమూడి గ్రామాల్లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారని చేబ్రోలు ఎంపీడీవో ఎ.ఉమాదేవి తెలిపారు. అనంతరం వడ్లమూడి ఎస్ డబ్ల్యూపిసి షెడ్డు దగ్గర ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి బి.వెంకట నాగసాయికుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ఎంపీడీవోలు పనిని సమర్థవంతంగా చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం, దృక్పథాన్ని పొందడానికి ఈ ఫౌండేషన్ శిక్షణ ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి సమర్థవంతమైన శానిటేషన్‌తోనే ముడిపడి ఉందన్నారు. పారిశుద్ధ్యం పంచాయతీల ప్రధాన లక్ష్యమని, ఇందుకు గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి ఘన వ్యర్థాల సేకరణ వాటి నిర్వహణ ఒక నిరంతర అధ్యయనమని పేర్కొన్నారు. చెత్త డంపు చేయకుండా హరిత రాయబారం ద్వారా చెత్త సేకరించి దానిని వేరు చేసి, తడి చెత్తను సేంద్రీయ ఎరువుగా, పొడిచెత్తను షెడ్డు ద్వారా విక్రయిం చటం లేదా రీసైకిల్ చేసి సంపద సృష్టించడమే ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్ర లక్ష్యమని వివరించారు. దీనికి సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు 10 సూత్రాలను ఏర్పాటు చేశారు. గ్రామ స్థాయిలో ప్రతి పంచాయతీ కార్యదర్శి విధిగా నిర్వహించాల్సిన 10 ప్రశ్నలు వాటి కార్యచరణ వివరాలను డిపిఆర్సి రిసోర్స్ పర్సన్లు అనురాధ, నిరంజన్ వివరించారు. ఎస్‌డబ్ల్యు పిసి షెడ్ వడ్ల మూడిలో డిపిఒ డిఎల్పిఒ శిక్షణ ఉమ్మడి 5 జిల్లాల ఎంపీడీవోలు కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో గుం టూరు, ప్రకాశం, నెల్లూరు, కృష్ణ ఉమ్మడి జిల్లాలలోని మండలపరిషత్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, చేబ్రోలు, వడ్లమూడి పంచాయతీ కార్యదర్శులు కె శ్రీనివాసరావు, జి.సుభాష్ చంద్రబోస్, ఎంపిఓఎస్ బి ఎం.జి ప్రసాద్ పాల్గొన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై హర్షం

ప్రజాశక్తి - మంగళగిరి

నాయి బ్రహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి మంగళగిరి నియోజకవర్గ నాయీ బ్రహ్మణ సేవా సంఘం కృతజ్ఞతలు తెలిపింది. మంగళవారం పట్టణంలోని నాయీ బ్రహ్మణ కమ్యూనిటీ హాలు నుంచి శ్రీలక్ష్మి నరసింహాస్వామి వారి దేవస్థానం వరకు నాయీ బ్రహ్మణులు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదా శివం మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఎండోమెంట్ పరిధిలోని దేవాలయాల్లో పనిచేస్తున్న వారికి నెలవారీ వేతనాన్ని రూ.25వేలకు పెంచడంతో నాయీ బ్రాహ్మణుల జీవితాలలో వెలుగు నింపారని తెలిపారు. రాష్ట్ర నాయీ బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేష గిరిరావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టు కుందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో నాయీ బ్రాహ్మణులకు సొంత నిధులతో 200 సెలూన్ కూర్చీలు ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌దేనని అన్నారు. కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్‌రియాజ్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసాపద్మ, వల్లూరి శివయ్య, ఆకునూరి ఉమామహేశ్వరరావు, తెంపల్లి దుర్గారావు, కొక్కిరిపాటి పూర్ణచంద్రరావు, ఊట్ల దుర్గమల్లేశ్వరి, వాకా మాధవ రావు, పందేటి తిరుపతయ్య, ఆకునూరి కరుణా పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కమిటీ ఛైర్మన్‌గా అనంతలక్ష్మి నారాయణ

ప్రజాశక్తి - చేబ్రోలు

శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వడ్లమూడి క్వారీ దేవస్థానంలో నిర్వహించారు. వడ్లమూడి గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వరస్వామి దేవాలయానికి కూటమి ప్రభుత్వం పాలకవర్గ కమిటీ సభ్యులను ఎంపిక చేసింది. కమిటీ ఛైర్మన్‌గా అనంత లక్ష్మి నారాయణ, మెంబర్లుగా పాలపర్తి శివపార్వతి, పేరం సుబ్బారావు, మోపర్తి అనిత, కొచర్ల వెంకట్రావు, ముసలా నాంచారమ్మ, నారిశెట్టి శ్రీరామచంద్రమూర్తి, పల్లా ఆదిలక్ష్మి, వడ్లమూడి మారుతి ప్రసాద్, ఎక్స్‌అఫిషియో మెంబర్‌గా గూడూరు సాంబశివరావు ప్రమాణం చేసి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బాలకోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి బృహత్ ప్రణాళికతో ముందుకెళుతున్నారన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ముందుగా స్థానిక ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపారు. శాసనసభ్యుల ఆలోచనకి అనుగుణంగా పనిచేసి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి వీరంకీ రంగారావు, ఆలయ ఈవో నరసింహారావు వెలగా పవన్, వడ్లమూడి ఎంపీటీసి ఎస్. గోవిందు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ నూతన సభ్యులు

దీక్షల్లో కూర్చున్న కార్మికులు

259వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 259 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సిపిఎం నాయకులు దొంతిరెడ్డి. వెంకట రెడ్డి, సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి కే స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలలో ఉప్పుకాసమ్మ, దేరంగులరమణ, మొలకశారద, డి సువర్ణకుమారి, వేమురిబ్బా కూర్చున్నారు. నాయకులు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యను ఏళ్ల తరబడి నానబెట్టడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఏనుగుల సాంబ శివరావు, రమాదేవి, ఎంగురవయ్య, శివకుమారి, డి నాగమల్లీశ్వరి, తుపాకులనాగేశ్వరావు, ఎన్.సుబ్బారావు, ఎం.ఆశీర్వాదం, బాషా, బిఅంకయ్య, షేక్ ఖాసిం, యహెూషువా, ఇశ్రాయిల్, బి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

సిడిపిఓను కలిసిన సిఐటియు నాయకులు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి : సిఐటియ

ప్రజాశక్తి - మంగళగిరి

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మంగళగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సిడిపిఓ సరితను కలిసి విన్నవించారు. నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సిడిపిఓ చొరవ చూపాలని కోరారు. సిడిపిఓ స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సిఐటియు నాయకులు తెలిపారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, ఎస్ ఎస్ చెంగయ్య, డి వెంకట్ రెడ్డి, ఎం బాలాజీ పాల్గొన్నారు.

రైతులకు రెండు రోజుల శిక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

విజయవాడలోని కేంద్రీయ సస్యరక్షణ కేంద్రంలో ఈనెల 21, 22 తేదీలలో ప్రత్తి, మిరప, మొక్కజొన్న, అపరాలు పంటలలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు రెండు రోజులు మానవ వనరుల శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రత్తిపాడు మండల వ్యవసాయాధికారి సుగుణ బేగం తెలిపారు. మంగళవారం పత్తిపాడు గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులు ప్రత్తి పంట 45 రోజుల దశలో ఉందనీ, రైతులు గులాబీ రంగు పురుగు ఉనికి కోసం ఎకరాకి 8 నుంచి 10 లింగాకార్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

పారిశుధ్యం, పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేఎల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ ఆక్టివి టీస్ (సిఈఏ) వారి ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిశుభ్రతపై మంగళవారం చిర్రావూరు గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. మన ఆరోగ్యం మన చేతుల్లో అనీ, వర్షాకాలంలో పరిశుభ్రత పాటించడం వల్ల జలుబు, ఫ్లూ, ఇతర ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చునీ, మన పరిసర ప్రాంతాలలో మురుగు నీరు, చెత్తా, చెదారం నిల్వ ఉండకుండా చూసుకోవాలని విద్యార్థి విభాగపు అధికారి డాక్టర్ కె. ఆర్.ఎస్ ప్రసాద్ తెలిపారు. చెక్కపొట్టు, వరిపొట్టుల్లో కిరోసిన్ లాంటివి కలిపి ఉండలు చేసి మురుగు అధికంగా ఉండే ప్రదేశంలో వేస్తే దోమ ఉత్పత్తి తగ్గుతుందని తెలిపారు. డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం. సుబ్ర హ్మణ్యం పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రో వైస్‌చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్,డాక్టర్ కె. రాజశేఖర రావు,రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థుల విభాగం ఇంచార్జిడీన్ డాక్టర్ కే.ఆర్.ఎస్. ప్రసాద్, అడ్వైజర్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ అభినందించారు.

టిజెపిఎస్ కాలేజీకి అటానమస్ గుర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పట్టాభిపురంలోని తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల ఈసంవత్సరం నుండి అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలగా ఏర్పడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి తెలియచేశారు. 2025 నుండి 2030 వరకు అటానమస్ గుర్తింపు ఇస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ (న్యూఢిల్లీ) అనుమతి ఇచ్చిందని చెప్పారు. అటానమస్ వచ్చిన సందర్భంగా కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, కమిటీ సభ్యులు కళాశాలకు అటానమస్ వచ్చిన సందర్భంగా అందుకు కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియచేశారు.

నిరసన కార్యక్రమం చేస్తున్న ఆటో కార్మికులు

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని, వాహన మిత్ర కింద రూ.25వేలు ఇవ్వాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ కోరారు. ఎఐఆర్‌టిబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హిందూ కాలేజి వద్ద ఆటో కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరుజిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్. మస్తాన్‌వలి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో శివాజీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఉన్నత చదువులు చదువుకొని, ఉద్యోగాలు లేక, అప్పులతో ఆటోలు కొనుగోలు చేసి, జీవనం సాగిస్తున్నారని, ప్రతినెల ఫైనాన్స్ కిస్తీలు చెల్లిస్తూ పిల్లల్ని చదివించుకుంటూ కుటుంబం పోషించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు బాడుగలు తగ్గుతాయన్నారు. కావున ప్రభుత్వం ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పించాలని కోరారు. అలాగే ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికునికి వాహన మిత్ర పథకం కింద రూ.25వేలు ఇవ్వాలని కోరారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. 2019లో ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 21 వల్ల అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం పెంచారని, కావున సదరు జిఒను రద్దు చేయాలని కోరారు. ఓలా, ఊబర్, ర్యాపిడో కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు మాట్లాడుతూ వాహన ఫిట్నెస్ ఏటిఎస్ ఆటోమేటిక్ ట్రాక్‌లు ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని ఉపసంహరించుకొని, ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత ద్వారా డ్రైవర్లకు భారీ పెనాల్టీలు జైలు శిక్షలు విధించే బి.ఎన్.ఎస్106(1)(2) సెక్షన్లు రద్దు చేయాలని, ఆటోలకు పట్టణ, మండల కేంద్రాలలో పార్కింగ్ స్థలాలు కేటాయించాలని అన్నారు.కార్యక్రమంలో నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి జి.శంకర్‌రావు, కె.కోటేశ్వరరావు, షేక్.కాసిం, అశోక్, షేక్.జానీ, వెంకటయ్య, సాంబయ్య, సర్దార్ తదితరులు పాల్గొన్నారు

ఎరువుల కోసం బారులు తీరిన రైతన్నలు

ప్రజాశక్తి దుగ్గిరాల

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ముంపుకు గురైన పంట పొలాలు నీరు తగ్గటంతో ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నాయి. దీనితో రైతాంగం పంటను కాపాడుకునే క్రమంలో పంటకు డిఏపి యూరియా లాంటి రసాయనిక ఎరువులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం డీఏపీ చాలినంతగా లభించడం లేదని రైతులు తెలిపారు. ఎరువుల కోసం రైతులు సొసైటీల వద్ద బారులు తీరుతున్నారు. ఒక్కసారిగా రసాయనిక ఎరువులకు డిమాండ్ పెరిగిపోయింది. మరోవైపు అధికారులు ఎరువులు నిల్వ చేసేవారిపై చర్యలు తీసుకుంటా మంటున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 15 వేల ఎకరాలు ముంపునకు గురయ్యాయన అధికారులు ప్రకటించారు.

మండలంలోని పెద్దపాలెం గ్రామంలో ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

నీటి నిల్వలు లేకుండా చూడండి

రాజధాని గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి -తుళ్లూరు

వర్షం కారణంగా రాజధానిలో కొన్నిచోట్ల నిలిచిపోయిన వర్షం నీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి పి నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎడిసి (అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్)ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్ధ సారధితో కలిసి మంత్రి రాజధానిలోని వెంకటపాలెం, నీరుకొండ తదితర ప్రదేశాలలో తాజా పరిస్థితులను పరిశీలించారు. వెంకటపాలెం వద్ద పశ్చిమ బైపాస్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మించిన ప్రాంతంలో మట్టి అడ్డుగా ఉండి నీరు నిలిచిపోయిన ప్రదేశాన్ని, నీరుకొండ, పరిసర ప్రాంతాల్లో కొండవీటి వాగు ప్రవావాహానికి ఆటంకం వల్ల నీరు నిలిచిపోయిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ పశ్చిమ బైపాస్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణ సమయంలో మట్టిని అడ్డుగా వేయడంతో కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని మంత్రి చెప్పారు. అడ్డుగా ఉన్న మట్టిని తొలగించడంతో పాటు వెస్ట్ బైపాస్ రోడ్డుకు రెండు చోట్ల గండ్లు కొట్టి నీరు వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందని మంత్రి అన్నారు. మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటకు వెళ్ళిపోయిందన్నారు. కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగిస్తున్నామని, ఎన్ హెచ్,ఎడిసి అధికారులు, ఇంజనీర్లు కలిసి కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగించే పనుల్లో ఉన్నారని చెప్పారు. మంగళవారం రాత్రికి మొత్తం నీరు బయటికి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమరావతి మునిగిపోతుందంటున్న వారు రాజధానికి వచ్చి చూడాలని, కారణాలు తెలియకుండా వైసిపి నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరని మంత్రి అన్నారు. నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్ల రావా.. గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగినట్లేనా..అని మంత్రి నిలదీశారు. ఇకనైనా అమరావతిపై ఏడుపులు మానండని, లేదంటే ఈసారి 11 సీట్లు కూడా రావని మంత్రి అన్నారు. మంత్రి వెంట ఎడిసి,సి ఆర్ డి ఎ ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

రాజధానిలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ,ఎడిసి చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి..ఇతర అధికారులు

శంకర్ విలాస్ ఆర్ఓబి వేగవంతానికి సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభం అయినందున పనుల వేగావంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, స్థలాలు, భవనాలు కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం టిడిఆర్ బాండ్లు, నష్టపరిహారం అందిస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో శంకర్ విలాస్ వంతెన నిర్మాణానికి సంబంధించి కోర్టు కేసులు దాఖలు చేసిన వారితో మేయర్, కమిషనర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెన పనుల్లో భాగంగా ఇప్పటికే పిల్లర్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రజల సౌకర్యం దష్ట్యా వంతెన పనులు వేగంగా జరిగేలా కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కోర్టు కేసులు దాఖలు చేసిన వారు కూడా ప్రజలకు సహకరించాలని, వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఆయా భవన యజమానులు కోరిన విధంగా వారి సర్వేయర్ల సమక్షంలోనే జిఎంసి, జిల్లా సర్వేయర్ల బందం వంతెన నిర్మాణ ప్రాంతాన్ని మాస్టర్‌ప్లాన్ మేరకు రీ సర్వే చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రీసర్వేలో ఏమైనా లోపాలుంటే అందుకు అనుగుణంగా మార్పులు చేయడానికి కృషి చేస్తామన్నారు. కనుక నగరానికి కీలకమైన శంకర్ విలాస్ వంతెన పనుల వేగవంతంకు సహకరించాలని, పనులను ఏడాదిలోపే పూర్తి చేయడానికి ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, బ్రాడీపేట, అరండల్ పేట భవన యజమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

చెత్తకుప్పలు లేకుండా చూడాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో చెత్తకుప్పలు, బ్లాక్స్ స్పాట్స్ లేకుండా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలని, రోడ్ల మీద వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశిం చారు. కమిషనర్ మంగళవారం శ్రీనివాసరావు తోట, సాయినగర్, పొత్తూరు ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్యం, అభివద్ధి పనులు, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శిగా కోట మాల్యాద్రి

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి నూతన కార్యదర్శిగా కోట మాల్యాద్రి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక కొత్తపేటలోని మల్లయ్యలింగం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ నూతన కార్యవర్గం వివరాలు వెల్లడించారు. 17, 18 తేదీల్లో గుంటూరులో జరిగిన మహాసభలు విజయవంతం అయ్యాయన్నారు. కార్యదర్శిగా మాల్యాద్రితోపాటు, జిల్లా సహాయ కార్యదర్శులు మేడా హనుమంతరావు, చిన్ని తిరుపతయ్య, మరో 10 మంది కమిటీ సభ్యులు, ఆహ్వానితులుగా ఒకరు ఎన్నికయ్యారన్నారు. 54 మంది సమితి సభ్యులను, ముగ్గురు ఆహ్వానితుల్ని ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో రైతులు, కార్మికులు, అమరావతి రాజధాని ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని చెప్పారు. నూతన కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ ప్రజాసమస్యలపై రానున్న కాలంలో రాజీలేని పోరాటాలు చేపడతామని చెప్పారు. ఈ సందర్భంగా ఈనెల 23, 24, 25 తేదీల్లో ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నగర కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్, నాయకులు వుప్పాల సత్యనారాయణ, కె.ఈశ్వరరావు, ఎం.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.